No. of Printed Pages : **6**

**9202**

Register Number | | | | | | |

# Language — Part I — TELUGU

Time Allowed : 3.00 Hours ] [ Maximum Marks : 100

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే మీ గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి **నీలం** లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి.

## భాగము - I / PART - I

**(15 మార్కులు/15 Marks)**

ఈ క్రింది వానికి **సరైన** సమాధానాలు ఎంచుకోండి. **15x1=15**

Choose the **correct** answer.

**1.** "పైడి" అను పదమునకు అర్థము __________.

(అ) వెండి (ఆ) బంగారం (ఇ) రాగి

**2.** "కులం" అను పదమునకు పర్యాయ పదాలు __________, __________.

(అ) వంశం, జాతి (ఆ) వివాహం, పరిణయం (ఇ) ఋషి, ఛందస్సు

**3.** "దానం" అను పదమునకు నానార్థాలు __________, __________.

(అ) నీళ్ళు, కురు వేరు (ఆ) జెండా, పతాకం (ఇ) వితరణం, ఏనుగు

**4.** "మనిషి" అను పదమునకు వికృతి వ్రాయుము.

(అ) మనిశి (ఆ) మనిసి (ఇ) మానుసి

**5.** "విద్దె" అను పదమునకు ప్రకృతి వ్రాయుము.

(అ) విద్య (ఆ) విధ్య (ఇ) విధియ

[ Turn over

6. "మహోన్నత" అను పదమును విడదీసి వ్రాయుము.

(అ) మహు + ఉన్నత (ఆ) మహి + ఉన్నత (ఇ) మహా + ఉన్నత

7. "ఇట్లనియె" అనునది __________ సంధి.

(అ) ఇకార సంధి (ఆ) ఉకార సంధి (ఇ) అకార సంధి

8. "పెండ్లి + ఆడిన" పదాలను కలిపి వ్రాయుము.

(అ) పెండ్లాడిన (ఆ) పెండ్లిఆడిన (ఇ) పెండ్లిఅడిన

9. "వారేడ్చిన" – సంధి పేరు :

(అ) గుణ సంధి (ఆ) అకార సంధి (ఇ) ఉకార సంధి

10. నలువది యెనిమిది దినములు – సమాస నామం :

(అ) ద్వంద్వ సమాసం (ఆ) ద్విగు సమాసం (ఇ) బహువ్రీహి సమాసం

11. అ, ఇ, ఉ, ఋ లు __________.

(అ) సవర్ణములు (ఆ) త్రికములు (ఇ) గుణములు

12. అర్థాన్ని బట్టి సమాసాలు __________ రకాలు.

(అ) 5 (ఆ) 4 (ఇ) 6

13. సూర్య గణాలు ఎన్ని ?

(అ) 3 (ఆ) 2 (ఇ) 4

14. శబ్దం ప్రధానంగా కలిగినవి __________.

(అ) శబ్దాలంకారం (ఆ) అర్థాలంకారం (ఇ) రూపకం

15. ఇ, టి, తి అనునవి __________.

(అ) ద్విత్వం (ఆ) సంయుక్తం (ఇ) ఔప విభక్తికాలు

## భాగము - II / PART - II

**(18 మార్కులు / 18 Marks)**

### విభాగము - 1 / SECTION - 1

ఈ క్రింది వానిలో **ఏవేని నాలుగు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **4x2=8**

Answer **any four** questions from the following.

**16.** నన్నయ కలం గొప్పతనమేమిటి ?

**17.** ముసలివాని కలలో కనిపించిన అంశాలేవి ?

**18.** నందగోపాలుని గుణగణాలను రాయండి.

**19.** ఏది ఉత్తమ వ్యసనం అని రచయిత అభిప్రాయం ?

**20.** తిన్నడు తెలిపిన పండ్ల రకాలను పేర్కొనండి.

**21.** చారిత్రక గేయాలను గురించి క్లుప్తంగా రాయండి.

### విభాగము - 2 / SECTION - 2

ఈ క్రింది వానిలో **ఏవేని ఐదు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **5x2=10**

Answer **any five** questions from the following.

**22.** ద్విగు సమాసమును వ్రాయుము.

**23.** కంఠ్యాలు అనగానేమి ? అవి ఏవి ?

**24.** సర్వనామమును నిర్వచించి, ఉదాహరణమిమ్ము.

**25.** ఉకార సంధి సూత్రమును వ్రాయుము.

**26.** దేశ్యము అనగానేమి తెలుపుము.

**27.** బహువచనమును నిర్వచింపుము.

**28.** ద్రుతం గూర్చి తెలుపుము.

[ Turn over

## భాగము - III / PART - III

**(18 మార్కులు / 18 Marks)**

### విభాగము - 1 / SECTION - 1

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **2x3=6**

Answer **any two** questions from the following.

**29.** జంఘాలశాస్త్రి గారు దేనిని అసాధ్యమన్నారు ?

**30.** లలితాంబిక బాల్యం, విద్యాభ్యాసం గురించి వివరించండి.

**31.** సత్య నాదెళ్ళ ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?

### విభాగము - 2 / SECTION - 2

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **34** వ ప్రశ్న **తప్పక** రాయవలెను. **2x3=6**

Answer **any two** questions. (Question No. **34** is **compulsory**)

**32.** అజంతా శిల్ప సౌందర్యాన్ని వ్రాయండి.

**33.** జల గీతిక పాఠ్యభాగ కవి, కాలము, ఇతర రచనలను తెలుపుము.

**34.** (అ) కలమా! లెమ్మిక ...................... బక్కకూలారెడిన్. అను పద్యమును పాదభంగము లేక వ్రాయుము.

**లేదా**

(ఆ) నా వెంట ...................... వసియింతున్. అను పద్యమును పాదభంగము లేక వ్రాయుము.

### విభాగము - 3 / SECTION - 3

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులు వ్రాయుము. **2x3=6**

Answer **any two** questions.

**35.** అతిశయోక్తి అలంకారం గూర్చి వివరించుము.

**36.** చంపకమాల పద్య లక్షణాలను గూర్చి వ్రాయుము.

**37.** షష్ఠీతత్పురుష సమాసమును గురించి వ్రాయండి.

## భాగము - IV / PART - IV

**(25 మార్కులు / 25 Marks)**

**అన్ని ప్రశ్నలకు జవాబులిమ్ము.** **5x5=25**

Answer **all** the questions.

**38.** (అ) "గరుడ జంబుకోపాఖ్యానం" పాఠం, రచించిన కవి, కాలం, ఇతర రచనలు, బిరుదులు మరియు గ్రహింపబడిన గ్రంథమును పేర్కొనుము.

**లేదా**

(ఆ) కవి దేనిని "నయగారా జలపాత హోరులా" ఉందని వర్ణించారు.

**39.** (అ) సత్య నాదెళ్ళ వ్యాపార దిగ్గజంగా మారటానికి తోడ్పడిన అంశాలేమిటి ?

**లేదా**

(ఆ) "తాళ్ళపాక చెరువు" అని పేరు రావడానికి కారణమేమిటి ?

**40.** తెలుగులోనికి అనువదించుము.

Agriculture is the backbone of our country and so it has to be developed intensively. Since land cannot be expanded. The available land has to be put to maximum use. We have to grow two crops now where we were growing only one. Modern methods of cultivation should be adopted. Pest control cannot be forgotten. Marketing helps the development of agriculture.

**41.** క్రింది గద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

ప్రకాశం 1872 ఆగష్టు 23న ప్రకాశం జిల్లా కనపర్తి గ్రామంలో మేనమామ ఇంట జన్మించారు. ఒక సంవత్సరం తర్వాత వల్లూరు చేరుకున్నారు. వల్లూరులో ప్రకాశం తండ్రి టంగుటూరి గోపాలకృష్ణయ్య కరణం ఉద్యోగం చేసేవారు. ప్రకాశం బాల్యం వల్లూరులోనే గడిచింది. మూడవ తరగతి వరకు ప్రకాశం వల్లూరులోనే చదివారు.

**ప్రశ్నలు :**

1. ప్రకాశం ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?
2. ప్రకాశం ఒక సంవత్సరం తర్వాత ఎక్కడకి చేరుకున్నారు ?
3. వల్లూరులో ప్రకాశం తండ్రి ఏమి ఉద్యోగం చేసేవారు ?
4. ప్రకాశం బాల్యం ఎక్కడ గడిచింది ?
5. ప్రకాశం వల్లూరులో ఎంతవరకు చదివారు ?

42. (అ) నీవు చేసిన విహారయాత్రను గూర్చి తండ్రికి లేఖ వ్రాయుము.

**లేదా**

(ఆ) రహదారుల దుస్థితిని విన్నవిస్తూ జిల్లాధికారికి లేఖ వ్రాయుము.

## భాగము - V / PART - V

**(24 మార్కులు/24 Marks)**

క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము. **3x8=24**

Answer the following questions.

43. (అ) "స్వభాష" పాఠ్యభాగ సారాంశం వ్రాయుము.

**లేదా**

(ఆ) "తెలుగు జానపద గేయాలు" పాఠ్యభాగ సారాంశం వ్రాయుము.

44. (అ) పరిశ్రమిస్తేనే పరిపూర్ణ వికాసం అను ఉపవాచక కథా సారాంశమును వ్రాయుము.

**లేదా**

(ఆ) కలంకారీ చిత్రాలు – మన సంస్కృతి విశేషాలు పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయండి.

45. (అ) అవయవదానం అను అంశంపై వ్యాసం వ్రాయుము.

**లేదా**

(ఆ) వర్షపు నీటి సేకరణ అను అంశంపై వ్యాసం వ్రాయుము.

- o O o -